17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 23 మే 2024 | పేజీలు 9

అర్ధరాత్రి వేళ ...

# జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ ..

**జెఎన్టీయు స్ట్రాంగు రూంల భద్రత, డయల్ - 100 విభాగాలను చెక్ చేసిన ఎస్పీ**

**చిత్తశుద్ధి, అంకితభావంతో విధులు చేపట్టి ప్రజల్లో విశ్వాసం పెరిగేలా పని చేయాలని సూచనలు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

జెఎన్టీయులోని స్ట్రాంగు రూంల భద్రత, డయల్ - 100 విభాగం పోలీసుల పనితీరు, స్పందన అర్ధరాత్రి వేళ ఎలా ఉందో జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అర్ధరాత్రి 2 గంటల సమయంలో స్ట్రాంగు రూంల వద్ద మూడంచెల భద్రతను ఎస్పీ గారు చెక్ చేసి సమీక్షించారు. అనంతరం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని ఈసర్వేలెన్స్ సెంటర్లో నిర్వహిస్తున్న డయల్ - 100 విభాగాన్ని తనిఖీ చేశారు. అర్ధరాత్రి వేళ పోలీసుల సహాయం కోసం ప్రజలు/బాధితుల నుండీ వచ్చే ఫోన్ కాల్స్‌కు



మిగతా 2లో






# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అలజడి

సెలవులో వెళ్లేందుకు రంగం సిద్ధం

**ఎవరికి వారు యమునా తీరు**

**ఆసుపత్రి అభివృద్ధి పట్టణ అధికార యంత్రాంగం**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం వస్తున్న కథనాలతో ఆసుపత్రిలో అలజడి నెలకొంది. అధికార యంత్రాంగం చేసిన వ్యవహారంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని దీంతో సెలవులో వెళ్లేందుకు ఇద్దరు అధికారులు తమ రంగాన్ని సిద్ధం చేసుకున్నారు.



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఇప్పటికే నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న ఓ అధికారి తన నోడల్ ఆఫీసర్ బాధ్యతలను విరమించుకుంటున్నట్లు ఉన్నతాధికారులకు తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. అయితే ఎందుకోసం వేచి చూడాలని ఆయన రాజీనామాను ఆమోదించకుండా పెండింగ్లో పెట్టారు. వరుస కథనాలతో అవినీతి అక్రమాలు పూర్తిస్థాయిలో బయటపడతాయని భయపడిన వారు ఇందులో నుంచి తప్పించుకునేందుకు కొత్త కుట్రకు తెర తీసినట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఆసుపత్రి వ్యవహారాలన్నీ చూసే ఆ ముగ్గురు అధికారులే

03 పేజీలో



సింహ వాహనంపై

# దర్శనమిచ్చిన నారసింహుడు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శుద్ధ చతుర్దశి బుధవారం శ్రీదేవి, భూదేవి సమేత నారసింహుడు సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు స్వామివారికి ఉదయాన్నే సుప్రభాత సేవ, మహాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా సతీ సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి సింహ వాహనంపై కొలువు తీర్చారు. ప్రత్యేక పూజలు ఆచరించి తదుపరి స్వామివారిని భాజా భజంత్రీల నడుమ ఆలయ పురవీధుల వెంబడి ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తరించారు. స్వర్గీయ అవిలినేని వెంకటప్ప కుమారులు

మిగతా 2లో

# ఓట్లలెక్కింపు ముగిసే వరకు శాంతిభద్రతలను కాపాడాలి

**గ్రామ పెద్దలు, ప్రజలు సహకారం అందించాలి**

**వేల్పుమడుగు గ్రామంలో సుంకులమ్మ జాతరను ప్రశాంతంగా నిర్వహించాలి**

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :**

సాధారణ ఎన్నికలు ముగిసేవరకు శాంతిభద్రతలను కాపాడాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.

బుధవారం విడపనకల్లు మండలం వేల్పుమడుగు గ్రామంలో పర్యటించి, సుంకులమ్మ దేవాలయంలో జాతర నిర్వహణపై గ్రామ ప్రజలు, పెద్దలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓట్లలెక్కింపు సమయంలో 22 ఆలయాలలో జాతరలు జరగనున్నాయని, ఆయా ఆలయా లకు ఆర్డీవోలు, తహసిల్దార్లు వెళ్లి గ్రామస్తులు, పెద్దలతో మాట్లాడడం

02



# ముస్తాబవుతున్న కాలిన రోగుల వైద్య విభాగం

- చలించిన అధికారులు • ఎన్నికల కోడ్ అడ్డంకి
- ప్రారంభిస్తారా లేక వదిలేస్తారా? వేచి చూద్దాం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఎట్టకేలకు సూర్య కథనానికి కాలిన రోగుల వైద్య విభాగాన్ని అధికార యంత్రాంగం చలించి ముస్తాబు చేస్తున్నారు. బుధవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని నూతన విభాగానికి మోక్షం లభించింది. ఇటీవల సూర్య దినపత్రికలో న్యూ బర్న్ వార్డుకు మోక్షం ఎప్పుడు అని కథనం ప్రచురించడంతో అధికారులలో చలనం వచ్చింది. కేవలం ఎలాంటి పనులు చేయకుండా ముస్తాబైన వార్డును అలాగే వదిలేశారు ఇటీవల ప్రచురితమైన కథనంతో చిన్నచిన్న పనులను చేసి దానిని అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇటీవల విద్యుత్

మిగతా 2లో

# ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

మిగతా 08 »

# రామకృష్ణ.. కాస్త చూడయ్యా...

05

ఐదేళ్లు దాటుతున్నా చెల్లించని బకాయిలు...

**కాళ్ళు అరిగేలా తిరుగుతున్న ఓ సీనియర్ సిటిజన్**

**ఇది శ్రీనివాస సర్వీస్ సెంటర్ కన్నీటి వేదన**

04

# సాఫ్ట్ బాల్ క్రీడాకారులను అభినందించిన ఎస్.కె యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్

## గ్రంథాలయంలో విద్యార్థులకు
# వేసవి శిక్షణ శిబిరం...



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయం నందు సమ్మర్ క్యాంప్ నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి శిరీష తెలిపారు. సమ్మర్ క్యాంపును జిల్లా గ్రంథాలయ సంస్థ శ్రీయుత కార్యదర్శి పి. రమ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా గార్లదిన్నె గ్రంథాలయమును సందర్శించి ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థు లు చేత పుస్తకాలు చదివించడం, కథలు చెప్పించడం, క్యారం, స్నేక్ అండ్ లాడర్, లూడో మరియు చెస్ ఆటలు ఆడించడం జరిగినది. అనంతరం రికార్డ్స్ లు అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగినది. అలాగే గ్రంథాలయ అధికారి శిరీష మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విద్యార్థుల మేధాశక్తిని పెంపొందిస్తాయని ఆమె అన్నారు. సమ్మర్ క్యాంపుకు విద్యార్థులు 17 మంది హాజరైనట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి కె. యం. శిరీష మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వేళ ...జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

» మొదటి పేజీ తరువాయి



ఎలా రెస్పాండ్ అయ్యి సంబంధిత పోలీసులను ఘటనా స్థలాలకు ఎలా పురమాయిస్తున్నారో సమీక్షించారు. జెఎన్టీయు స్ట్రాంగు రూంల వద్ద భద్రతా విధుల్లో ఉన్న సాయుధ పోలీసులు... డయల్ - 100 విభాగం పోలీసులు అప్రమత్తంగా ఉన్నట్లు ఎస్పీ గారి తనిఖీల్లో తేలింది. మరింత అప్రమత్తంగా ఉండాలని... చిత్తశుద్ధి, అంకితభావంతో విధులు చేపట్టి ప్రజల్లో విశ్వాసం పెరిగేలా పని చేయాలని సూచించారు.

## ఇప్పేరులో పెద్దమ్మతల్లి, మద్దికెర మద్దమ్మ గ్రామ దేవర మహోత్సవం..



కూడేరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఇప్పేరు గ్రామంలో, మంగళవారం అర్ధరాత్రి నుండి బుధవారం మధ్యాహ్నం 12 గంటల వరకు , గ్రామ దేవతలైన పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా గ్రామ ప్రజలు నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ కొన్ని వందల సంవత్సరాల తర్వాత మా గ్రామంలో గ్రామదేవర మహోత్సవాన్ని కన్నుల పండగ వలె నిర్వహించామని, గ్రామ నడిబొడ్డు రాయిని, ప్రతిష్టించి 41 రోజు మాంసాహారాలు గ్రామం మొత్తం స్వీకరించుకోకుండా, భక్తిశ్రద్ధలతో 41 రోజు పూజలు పునస్కారాలు చేసి గ్రామ దేవతలైన అమ్మవారికి బోనాల సమర్పించడమైనదని గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తెలిపారు. మంగళవారం రాత్రి 1:15 నిమిషాల నుంచి 2.45 గంటల వరకు పెద్దమ్మతల్లి దేవరపోతు బలి కార్యక్రమం అనంతరం మద్దికేర మద్దమ్మ దేవతకు పోతుబలి కార్యక్రమం జరిపించారు.

అలాగే గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆసాదుల వారిచే పెద్దమ్మ కథను భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నది, ఊరిదేవర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ శివరాముడు ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది ప్రతిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు, గ్రామ దేవరను తిలకించడానికి భక్తి జనం తండోపతండాలుగా రావడంతో ఇప్పేరు గ్రామం జనసంద్రోహంతో కిటకిటలాడినది, వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఏర్పాటు చేశారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల నుంచి
# ప్రాణహాని ఉంది



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సింగనమల నియోజకవర్గంలో వైకాపా నాయకుల నుంచి తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని తెదేపా నాయకుడు నగేష్ ఆరోపించారు. ఇటీవల తాను వైకాపా నుంచి తెదేపాలో చేరడంతో తనపై నియోజకవర్గంలో వైకాపా నాయకులు కక్ష కట్టారని అనంతపురంలో ఆందోళన వ్యక్తం చేశారు. నిన్నటి రోజున నియోజకవర్గంలో వైకాపా ఎమ్మెల్యే మేనమామ శ్రీరామ్ రెడ్డి కొంతమంది వైకాపా నాయకులను వెంటబెట్టుకొని ఇంటిలోకి వచ్చే బెదిరింపులకు పాల్పడ్డారని చెప్పారు. గతంలోనూ తన తోటకు నిప్పు పెట్టి తోటలో ఉన్న సామాగ్రిని చెట్లని కాల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపాలో బీసీ సామాజిక వర్గానికి న్యాయం జరగదని తెదేపాలో చేరితే వారి అరాచకాలను తనపై మొదలు పెట్టారని చెప్పారు. జిల్లా పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని వైకాపా నాయకుల నుంచి తన కుటుంబానికి రక్షణ కల్పించాలని నగేష్ కోరారు. నగేష్ కుటుంబానికి న్యాయం జరగని పక్షంలో కురువ సంఘం ఆధ్వర్యంలో న్యాయపోరాటం చేస్తామని విశ్రాంత జడ్జి కిష్టప్ప మద్దతు తెలిపారు.



## కూడేరుకు చేరిన 8,877 పాఠ్యపుస్తకాలు

కూడేరు మేజర్ న్యూస్ : 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకటో తరగతి నుండి ఏడవ తరగతి వరకు మొత్తం 8.877 పాఠ పుస్తకాలు కూడేరు మండలానికి చేరినట్లు ఎంఈఓ 2 సాయి కృష్ణ తెలిపారు. వచ్చిన పుస్తకాలను తరగతిల వారిగా విభజించి పాఠశాలలకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పుస్తకాలు రావడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ సిబ్బంది రమణ, శివప్రసాద్ నాగలక్ష్మి ఆదిలక్ష్మి సురేంద్రబాబు కొంటెన్న పాల్గొన్నారు.

## సింహ వాహనంపై
# దర్శనమిచ్చిన నారసింహుడు

» మొదటి పేజీ తరువాయి

అమిలినేని సురేంద్ర బాబు కుటుంబ సభ్యులు ఉత్సవ ఉభయ దాతలుగా వ్యవహరించారు. సాయంత్రం నరసింహస్వామి వారు చంద్రప్రభ వాహనంపై విహరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండు రావ్, సత్య, రామకృష్ణ, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, నరసింహులు, దండా వెంకటేశులు, నాగేంద్ర, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## రేపు విత్తన వేరుశనగ పంపిణీ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రేపు ( మే 24 ) రైతులకు వేరుశనగ విత్తనాన్ని పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని షేక్షానిపల్లి, లత్తవరం గ్రామ రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రైతు భరోసా కేంద్రాల్లో ఖరీఫ్ వేరుశనగ విత్తన నమోదు ప్రక్రియను పరిశీలించారు. రైతులకు కొన్ని సూచనలు చేశారు. ప్రతి రైతు సరిపడా చిల్లర తో కేంద్రానికి వచ్చి వ్యవసాయ సిబ్బందికి సహకరించాలని సూచించారు. రైతులు విత్తనాన్ని శుద్ధిచేసిన తర్వాతే విత్తు వేసుకోవాలని, తద్వారా తెగుళ్లను అరికట్టడానికి అవకాశం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతు భరోసా కేంద్రం సిబ్బంది చిక్కన్న, గోపాల్ నాయక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు
## రాయనున్న13,332 మంది విద్యార్థులు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఈనెల 24వ తేదీ నుండి జూన్ మూడో తేదీ వరకు జరగనున్న పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు 13,332 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి ఏసి గోవింద్ నాయక్ తెలిపారు. పదవ తరగతి సిలబస్ పూర్తిగా మారుతున్నందున అన్ని యాజమాన్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతి విద్యార్థి హాజరయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు. పరీక్ష జరిగే రోజే ఫీజు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావచ్చన్నారు. ఈఅవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ముస్తాబవుతున్న
# కాలిన రోగుల వైద్య విభాగం

» మొదటి పేజీ తరువాయి

పనులను పూర్తి చేయగా, నేడు పెయింటింగ్ పనులను పూర్తి చేసి ముస్తాబు చేశారు.

**ఎన్నికల కోడ్ అడ్డంకి**

ఏళ్ల తరబడి ప్రారంభానికి నోచుకోని పరిస్థితుల్లో ఇప్పుడిప్పుడే దానికి నూతన రూపును సంతరించుకుంటున్న నేపథ్యంలో ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో దానిని ప్రారంభిస్తారా లేక పెండింగ్ లో పెడతారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా ఏళ్ల తరబడిగా పెండింగ్ లో ఉన్న బిల్డింగ్ కాస్త ప్రస్తుతం పూర్తి స్థాయిలో ముస్తాబయింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 2017లో నూతన కాలిన వైద్య విభాగానికి అనుమతి లభించి నిధులు కూడా మంజూరయ్యాయి. అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా ఏడేళ్ల తర్వాత దానికి మోక్షం లభించిన అది పూర్తిస్థాయిలో ప్రారంభానికి నోచుకుంటుందా లేదా అనేది వేచి చూడాల్సి ఉంది.

## ఓట్లలెక్కింపు ముగిసేవరకు
# శాంతిభద్రతలను కాపాడాలి

» మొదటి పేజీ తరువాయి

వేల్పుమడుగు గ్రామంలో సుంకులమ్మ జాతరపై జిల్లా కలెక్టర్ సమావేశం జరుగుతుందన్నారు. వేల్పుమడుగు గ్రామంలో సుంకులమ్మ జాతరను ప్రశాంతంగా నిర్వహించాలని, గ్రామ పెద్దలు, ప్రజలు ఇందుకు అన్ని విధాలా సహకారం అందించాలన్నారు. గ్రామంలో జాతరను పెద్దగా జరుపుకోవాలని ఆలోచన ఉంటుందని, అయితే ఎన్నికల పరిమితులను కాపాడాలన్నారు. జాతరను ఎన్నికల కౌంటింగ్ అనంతరం జరుపుకునేందుకు మార్చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఒక భక్తుడిలా జాతరలో పాల్గొనాలని, ఎవరూ గొడవలకు పాల్పడరాదన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాతరను జరుపుకోవాలని, ఇందుకు అందరి సహకారం అందించాలన్నారు. ఎన్నికలంటే ఎవరో ఒకరు గెలుస్తారని, ఫలితాలను అందరూ స్వాగతించాలన్నారు.

ఈ సందర్భంగా గ్రామంలో ఎన్ని ఇళ్లు ఉన్నాయి, దేవాలయంలో ఎన్నిసార్లు పూజలు చేస్తారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా సుంకులమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ వి.శ్రీనివాసులు రెడ్డి, తహసీల్దార్ దస్తగిరయ్య, ఎంపిడిఓ వి.కొండయ్య, ఎస్ఐ ఖాజా హుస్సేన్, డిప్యూటీ తహసీల్దార్ బసవకుమార్, గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ భరించలేక
# రైతు ఆత్మహత్య



ఉరవకొండ, మేజర్ న్యూస్: వ్యవసాయమే ఆధారంగా జీవనాన్ని సాగించే రైతు వ్యవసాయ రుణాలు అధికమై, అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. సమీప బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు చిన్న ముష్టూర్ గ్రామానికి చెందిన ఎస్.పి నారాయణస్వామి ( 60 ) తన సొంత కులం మూడు ఎకరాల తో పాటు మరో ఐదు ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని పంటలు సాగు చేసేవాడు. గత నాలుగేళ్ల కాలంగా తీవ్ర వర్షాభావంతో సాగు చేసిన పంట కోల్పోయి, పెట్టుబడులు కూడా దక్కని పరిస్థితి నెలకొంది. పొలంలో బోరు, మిరప పంటపై పెట్టిన పెట్టుబడి ఖర్చులు అధికమై రూ 20 లక్షల దాకా అప్పులు పెరిగిపోయాయి. వ్యవసాయం కోసం వెచ్చించిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురైన రైతు ఎస్ పి నారాయణస్వామి గ్రామ శివారు మోడల్ స్కూల్ కు వెళ్లే రహదారిలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న మృతిని బంధువులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య ఈశ్వరమ్మ నలుగురు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వైద్యులు మృతదేహానికి శవ పరీక్షలు చేయాల్సి ఉంది.

## వీధి వ్యాపారులకు ఉచితంగా గొడుగుల పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ బాలచందర్ స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో మరియు వారి యొక్క సహకారంతో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ మరియు ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో అనంతపురం పట్టణంలోని వీధి వ్యాపారులకు ఉచితంగా గొడుగులను పంపిణీ చేయటం జరిగింది . ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత, మరియు కేంద్ర ప్రభుత్వ మై గవ్ అంబాసిడర్ బిసాతి భరత్ , అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాతి భరత్ , మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు పక్కన ఎండను సైతం లెక్కచేయకుండా తోపుడు బండ్ల మీద కూరగాయలు , పండ్లు అమ్ముకొని చిరు వ్యాపారం చేసుకొని వాళ్లు తమ కుటుంబాన్ని పోషిస్తున్నారు అలాంటి వారికి బాసటగా అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ బాలచందర్ స్వామీజీ వారి యొక్క దివ్య ఆశీస్సులు మరియు సహకారంతో ఈ గొడుగులను ఇవ్వడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉచిత గొడుగులను అందుకున్న చిరు వ్యాపారులు మా కష్టాన్ని చూసి మాకు ఉచితంగా గొడుగులను అందించిన అభయ ఫౌండేషన్ శ్రీ బాలచందర్ స్వామీజీ గారికి మరియు ప్రగతి పథం యూత్ అసోసియేషన్ మరియు ఎస్సార్ ఎడ్యుకేషనల్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ రాష్ట్ర అవార్డు గ్రహీత జి. నందిత , ఎన్ ఎస్ ఎస్ రైపర్ కాలేజ్ స్టూడెంట్ కో ఆర్డినేటర్ ఎమ్ కిరణ్ సాయి, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ కార్యదర్శి వై. పవన్, నాగేంద్ర ప్రసాద్, అరుణ్ ఐస్ క్రీమ్ వ్యాపారవేత్త రాఘవేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి
# పోటెత్తిన భక్తులు





కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని లక్ష్మి నరసింహ స్వామి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ఉదయం నుండే స్వామివారి భక్తులు బారులు తీరారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన అనంత రం భక్తులకు ఆలయ అర్చకులు స్వామి వారి దర్శనం కల్పిం చారు. కర్ణాటక నుండి భక్తులు అధిక సంఖ్య లో తరలి రావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలా డాయి. స్వామి వారి ఇలవేల్పులు తలని సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.





# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అలజడి

▸▸ మొదటి పేజీ తరువాయి

మొత్తం కథను నడిపించినట్లుగా దీంతో ఈ వ్యవహారంలో భారీ ఎత్తున ముడుపులో వారు తీసుకొని ఈ వ్యవహారాన్ని చక్కగా దిద్దినట్లు ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఆసుపత్రి గౌరవం మొత్తం పూర్తిగా మట్టిలో కలిసిపోయిందని ఇటీవల ఆసుపత్రిలో చోటు చేసుకున్న పలు అంశాలే ప్రధానంగా చెప్పవచ్చని ఆయా శాఖల అధికారులు తీవ్ర స్థాయిలో చర్చించుకుంటున్నారు. ఆసుపత్రికి సంబంధించిన వ్యవహారాలలో కొంతమంది అధికారుల పెత్తనం కారణంగా అత్యంత దుర్భరంగా ఈ వ్యవహారం మారిందంటూ ఆరోపిస్తున్నారు. ఆ ముగ్గురు అధికారులు తిలాపాపం తలా పిడికెడుగా మొత్తం వ్యవహారాన్ని చక్కబెట్టి ఆసుపత్రి గౌరవాన్ని కాపాడాల్సిన వారు ఇష్టానుసారంగా వ్యవహరించి పూర్తిగా నిర్లక్ష్యం చేశారని దీనితో రోజురోజుకు అప్రతిష్టపాలు అవ్వాల్సిన పరిస్థితి నెలకొందని వారు వాపోతున్నారు.

### నిధులు ఏమయ్యాయి

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో జరిగిన నిధుల గోల్మాల్ వ్యవహారంలో అధికార యంత్రాంగం నోరు మెదపకుండా ఉండడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కనీస అవగాహన లేకుండా ఇష్టానుసారంగా ఎవరికి వారు వ్యవహరించారని దీంతో ఆసుపత్రి పరిస్థితి దయనీయంగా మారింది అంటూ తీవ్ర ఆరోపణలు ఎదురవుతున్నాయి. కొంతమంది అధికార దుర్వినియోగానికి పాల్పడి ఆసుపత్రిని కీలుబొమ్మలుగా మార్చి ఇందులో పనిచేస్తున్న వారిని తమ ఇష్టానుసారంగా వాడుకొని అప్రతిష్ట పాలు చేశారంటూ తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రి వ్యవహారం మొత్తం రాష్ట్రంలో కీలకంగా చర్చించుకుంటున్నా నేపథ్యంలో దీనికి సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ చేసేందుకు ఉన్నతాధికారులు కూడా సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఆసుపత్రిలో అలజడి రేగిన నేపథ్యంలో ఆసుపత్రికి చెందిన కీలక అధికారులను జిల్లా కలెక్టరేట్కు పిలిపించి మొత్తం వ్యవహారంపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఆసుపత్రి వ్యవహారాన్ని ఇష్టానుసారంగా వ్యవహరించకూడదని హెచ్చరించినట్లు తెలుస్తోంది.

### ఎవరికి వారు యమునా తీరు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అభివృద్ధికి పాటు పడాల్సిన అధికార యంత్రాంగం తమ ఇష్టానుసారంగా వ్యవహరించడంతో ఆసుపత్రి వ్యవహారం మొత్తం కుక్కలు చించిన విస్తరుగా మారింది. ఇంజనీరింగ్ అధికారులకు ఆసుపత్రి ఉన్నతాధికారులకు పొంతన లేకపోవడంతో ఎవరికి వారు యమునా తీరుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఆసుపత్రిలో అభివృద్ధికి నోచుకోక అభివృద్ధి ఆటంకంగా మారింది. రోగులకు అందించాల్సిన అనేక వసతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ వ్యవహరిస్తున్న తీరును ప్రతి ఒక్కరు తప్పు పడుతున్నారు. ఇంజనీరింగ్ అధికారులు ఆసుపత్రి అధికారుల మధ్య సఖ్యత లేకపోవడంతో వారు చేసిన పనులకు వీరు కనీసం పర్యవేక్షణ లేకపోవడంతో ఆసుపత్రిలో పనులు జరుగుతున్న అవి నాసిరకంగా జరిగాయని తీవ్ర ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

ఆసుపత్రికి ఉన్నతాధికారిగా వ్యవహరించాల్సిన వారు తమ వ్యవహారం కాదన్నట్లు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నాడంతో ఈ తతంగం కొనసాగుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిని గాడిలో పెట్టే సరైన అధికారి రావాలని కోరుతున్నారు.





# ఎర్రి తాత ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి

### ఎవరైనా అల్లర్లకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు జడ్పీ సీఈవో వైఖోమ్ నిధియా దేవి

బెలుగుప్ప మేజర్ న్యూస్: బెలుగుప్ప గ్రామంలోజూన్ 24 తేదీన జరిగే శ్రీ ఎర్రి తాత ఉత్సవాలను గ్రామ ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎవరైనా అల్లర్లు పాలు పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పరిషత్ సీఈవో వై ఖోమ్ నిధియా దేవి పేర్కొన్నారు మండల కేంద్రంలోని వెలిసిన ఎర్ర తాత దేవాలయాన్ని బుధవారం సందర్శించి అనంతరం శ్రీ ఎర్రతాత స్వామిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు కౌంటింగ్ లో భాగంగా 144 సెక్షన్ నిబంధన ప్రకారం ప్రజలు ప్రశాంతంగా ఉండాలన్నారు అలాగే ఎర్రి తాత ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు సూచించారు ఏ లాంటి అల్లర్లకు పాల్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ శివకు సూచించారు అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు ఇందులో భాగంగా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని తహసిల్దార్ హరినాథ్ రావుకు, ఎంపీడీవో సుబ్బరాజుకు సూచించారు ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి మాధవరెడ్డి సీనియర్ అసిస్టెంట్ దామోదర్ హౌసింగ్ ఏఈ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అలజడులకు
# పాల్పడితే ఉపేక్షించం

### : ఎస్ఐ గౌస్



గార్లదిన్నె, మేజర్ న్యూస్:
మండలంలోని గ్రామాలలో అలజడలకు పాల్పడిన ప్రోత్సహించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ గౌస్ మహమ్మద్ గౌస్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని 111 మంది ఇరు పార్టీ నాయకులను బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ జిల్లా ఉన్నదా అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని సమత్యాత్మిక గ్రామాలలో పోలీసులు గట్టి నిగా ఉంచడమే కాకుండా ఆయా గ్రామాల్లో అలజలతో పాటు అసంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై గౌస్ మహమ్మద్ బాషా హెచ్చరించారు.

# దేహదానం వీలునామా రాసిచ్చిన జిజిహెచ్ ఉద్యోగి ఎమ్ఎన్ఓ నాగరాజు

## అన్ని దానాలలో దేహదానమే గొప్ప



### మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత 35 సంవత్సరాలుగా ఎమ్ ఎన్ ఓ గా పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి నాగరాజు తన మరణానంతరం తన దేహాన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలోని అనాటమీ డిపార్ట్మెంట్ కు అందించే విధంగా దేహదాన వీలునామా పత్రాన్ని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు, అనాటమీ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు ల సమక్షం లో అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ అన్ని దానాలలోను దేహదానం చాలా చాలా గొప్పదని, దేహదానం ద్వారా వైద్య విద్యార్థులు వైద్య విద్యను బాగా నేర్చుకోవడానికి మానవ శరీర అంతర్నిర్మాణ శాస్త్రాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి, పరిశోధనలకు దేహదానం చాలా ఉపయోగపడుతుందని, తద్వారా మానవాళికి మంచి జరుగుతుందని తెలిపారు. దేహదాన కర్త నాగరాజు మాట్లాడుతూ చనిపోయిన తర్వాత మన శవాన్ని కాల్చి బూడిద అయ్యే కంటే మన దేహం వైద్య విద్యార్థుల యొక్క విజ్ఞానానికి తోడ్పడితే అంతకంటే మంచి మేలు ఇంకేముందని, నా కుమారుడు డాక్టర్ విష్ణు కూడా ఇదే మెడికల్ కళాశాలలో 2010వ సంవత్సరం వైద్య విద్యార్థిగా చదువుకున్నాడని, ఎవరో ఒకరు దేహదానం చేస్తేనే వైద్య విద్యార్థులు మానవ అంతర్నిర్మాణ శాస్త్రాన్ని చదువుకోడానికి వీలవుతుందని అందుకే ఈ దానానికి నా అంగీకారాన్ని తెలిపాను అన్నారు. నాగరాజు గారు చేసిన కార్యక్రమం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని అనాటమి హెచ్ ఓ డి ఆచార్య డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు తెలిపారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పేథాలజీ ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ శివశంకర నాయక్, సామాజిక వైద్యశాస్త్ర ప్రధాన విభాగాధిపతి ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు తదితరులు పాల్గొన్నారు



# జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో " కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ " లు

### పలు సమస్యాత్మక గ్రామాలు, కాలనీలలోని రౌడీషీటర్లు, పాత కేసుల్లో నిందితులు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితుల ఇళ్లల్లో విస్తృత తనిఖీలు

### ఈ ఆపరేషన్లలో ఇద్దర్ని అరెస్టు చేసి 30 లీటర్ల నాటు సారా, రికార్డులు లేని 6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశాల మేరకు పోలీసులు ఈరోజు జిల్లాలోని పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట, యల్లనూరు మండలం గొడ్డుమర్రి, గార్లదిన్నె మండలం సంజీవపురం, ఇటుకలపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని కందకూరు, గుమ్మఘట్ట మండలం భూపసముద్రం, గుంతకల్లు పట్టణంలోని ఉమామహేశ్వర్ నగర్, పామిడి పట్టణంలోని పలు సమస్యాత్మక కాలనీలలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు. సి.ఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు పాత నేరస్తులు, ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల మరియు కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో మరియు పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ ఆపరేషన్లలో ఇద్దర్ని అరెస్టు చేశారు. 30 లీటర్ల నాటు సారా మరియు రికార్డులు లేని 6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం... గ్రామాలలో ఫుట్ పెట్రోలింగ్, గ్రామసభలు నిర్వహించి ఎన్నికల కౌంటింగు ప్రక్రియ మరియు ఆ తర్వాత కూడి ప్రశాంతంగా జీవించాలని సూచనలు చేశారు. ఎలాంటి అల్లర్లకు వెళ్లకూడదని కోరారు. సమస్యలు సృష్టించినా, ప్రేరేపించినా కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు.





# సాఫ్ట్ బాల్ క్రీడాకారులను అభినందించిన ఎస్.కె యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్

### ఎస్ కె యూనివర్సిటీ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటండి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

ఈనెల 13 నుండి 18 వరకు బెంగళూరు యూనివర్సిటీలో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్బాల్ మెన్ పోటీలలో ఎస్కే యూనివర్సిటీ బాలుర జట్టు మొదటి స్థానం సాధించింది. ఈ సందర్భంగా శ్రీనివాస సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డ్ మరియు వెంకటేశులు కోచ్, సీఈవో సాఫ్ట్బాల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ , నాగేంద్ర కార్యదర్శి సాఫ్ట్బాల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వీరు ఈరోజు ఎస్కే యూనివర్సిటీ పురుషుల జట్టు తో ఎస్కే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మస్తాన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ ఏర్పాటు చేసి 46 సంవత్సరాల తర్వాత ఎస్కే యూనివర్సిటీ జట్టు మొదటి స్థానం సాధించిందని శ్రీనివాసన్ మరియు వెంకటేష్ నేతృత్వంలో ఒక మంచి జట్టును ఎస్కే యూనివర్సిటీకి ఎంపిక చేసి కోచింగ్ క్యాంప్ నిర్వహించి ఈ గెలుపుకు దోహదపడ్డారని క్రీడాకారులందరూ చక్కగా తమ ప్రతిభను చూపించి ఎస్కే యూనివర్సిటీ కీర్తి ప్రతిష్టలను భారతదేశంలో తెలిసేటట్లు చేశారని ఈ మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్లో సాఫ్ట్బాల్ క్రీడ విశేషంగా అభివృద్ధి చెందుతున్నదని అభివృద్ధిలో వెంకటేష్, పాత్ర ఎంతో ఉందని ఈ సందర్భంగా వీరిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని మా యూనివర్సిటీలో క్రీడల అభివృద్ధికి శ్రీనివాసన్ ఎంతో కృషి చేస్తున్నారని వారికి కూడా ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందనలు తెలుపుకుంట ఎన్నానని క్రీడాకారులను కూడా ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం క్రీడలలో రెండు శాతం రిజర్వేషన్ విద్య ఉద్యోగాలలో కల్పిస్తున్నదని దీనిని యువత చక్కగా ఉపయోగించుకొని క్రీడల పట్ల మక్కువ చూపి యువత క్రీడలలో దేశాన్ని అగ్ర పతాన నిలబెట్టాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను అభినందించి గ్రూప్ ఫోటో తీసుకున్నారు.



# మండలంపై పట్టు ఉండాలి

### కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ఏర్పాటు చేయాలి...

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** మండలంపై అధికారులకు పట్టు ఉండాలని, తహసీల్దార్ కార్యాలయ రికార్డులు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. బుధవారం విడపనకల్లు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. సిబ్బంది వివరాలు ఆరా తీశారు. రికార్డ్ గదిని, ఎఫ్ఎంబి, డిపట్టా రిజిస్టర్, హౌస్ సైట్ రిజిస్టర్, మెజిస్ట్రేట్ వారి రిజిస్టర్, మండల మ్యాప్ ని, కార్యాలయ పరిసర ప్రాంతాలను, అన్ని గదులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ఏర్పాటు చేయాలని, ఎలాంటి సేవలందిస్తున్నారనేది ప్రజలకు తెలియజేయాలన్నారు. మండలంలో సిసిఆర్సి కార్డులను కూడా మంజూరు చేయాలని, ఇందుకోసం రైతులను గుర్తించాలన్నారు. మహిళలకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు కేటాయించాలన్నారు. ఖాళీగా ఉన్న వీఆర్వో పోస్టులను మంజూరు చేయించాలన్నారు. ప్రోఫార్మా ప్రకారం అన్ని వివరాలను సిద్ధం చేసి అందించాలన్నారు. కార్యాలయ సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు అవసరమైన అన్ని సేవలను ఎప్పటికప్పుడు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ వి.శ్రీనివాసులు రెడ్డి, తహసీల్దార్ దస్తగిరయ్య, ఎంపిడిఓ వి.కొండయ్య, డిప్యూటీ తహసీల్దార్ బసవకుమార్, రీసర్వే డిటి వెంకటేశ్వర ప్రసాద్, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అక్కదేవతల పరుష మహోత్సవం...



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల పరిధిలోని తిమ్మాపురం పంచాయతీలోని కరుట్లపల్లి గ్రామంలో అక్కదేవతల పరుషను (జాతర) గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపు కొన్నారు.గత మూడు రోజుల నుండి అంగరంగ వైభవంగా జరిగిన అక్కదేవతల పరుష మహోత్సవానికి మండల వ్యాప్తంగానే గాక జిల్లా నలమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి మృక్కులు తీర్చుకున్నారు, ఉమ్మడి జిల్లాల నుండే కాక, కర్ణాటక, తెలంగాణరాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి మొక్కులుసమర్పించారు, అక్క దేవతలను భక్తిశ్రద్ధలతో కొలిచేవారికి కొంగు బంగారంలా అనుకున్న కోరికలను నెరవేస్తుందని అమ్మవారి మీద ఒక నమ్మకం, భక్తులకు కోరిక తీరినందున వారు మొక్కులు చెల్లించి దేవతల్ని దర్శించుకుంటారు.బుధవారం పూజరుల ఆధ్వర్యంలో గంపల ఊరేగింపుతో, స్థానిక గుడికట్టు వారు సంబరాలతో నాట్యమాడుతూ, పసుపు కుంకుమలు చల్లుకుంటూ అక్క దేవతల్ని జల్దికి తీసుకెళ్లారు. జాతరలో వ్యాపార కొనుగోలు కేంద్రాల్లో చిన్నారులు,యువతి, యువకుల,మహిళల సందడి భారీగా నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సీఐ శివరాముడు గట్టి పోలీసు బందోబస్త్ ను ఏర్పాటు చేశారు..



## అగళి మండలానికి చేరిన పాఠ్యపుస్తకాలు

అగళి మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని విద్యాధికారి కార్యాలయానికి బుధవారం ప్రభుత్వం నుంచి ఉచిత పాఠ్యపుస్తకాలు చేరినట్లు ఎంఈఓ - 2 చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 45 పాఠశాలల లో చదువుకుంటున్న ఒకటి రెండు మూడు, అలాగే ఐదు ఆరు ఏడు, తరగతుల విద్యార్థుల కు గాను 6,175 పాఠ్యపుస్తకాలు వచ్చినట్లు తెలిపారు. పాఠశాలల వారీగా పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందజేయడానికి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

## నేడు శ్రీవారి హుండీ ఆదాయం లెక్కింపు

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీమ ద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం ఉదయం 6 గంటల నుంచి మొదలుపెడుతున్నట్లు ఆలయ ఉప కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి తెలిపారు. హుండీ ఆదాయం లెక్కింపులో పాల్గొనే భక్తులు పురుషులు పంచే కండువాతో రావాలని, ఎవరు సొంత నగదు, బంగారు వస్తువులు, ఇతర విలువైన వస్తువులు ధరించి రాకూడదని తెలిపారు.

## పురుగులు దోమలతో సహవాసం

**- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తీవ్ర అవస్థలు - పట్టించుకోని యంత్రాంగం**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు దోమలు పురుగులతో సహవాసం నిత్య ప్రక్రియగా మారింది. ఆసుపత్రి ప్రాంగణంలో అపరిశుభ్రత పెద్ద ఎత్తున నెలకొన్న నేపథ్యంలో ఆయా వార్డులలో దోమలు, పురుగులు సహజీవనం సాగిస్తున్నాయి. అధికార యంత్రాంగం మామూలుగా మత్తులో తూగుతుండడంతో వ్యవహారం అత్యంత దయనీయంగా మారింది. ఆయా వార్డు పరిధిలో దోమలు విపరీతంగా రాజ్యమేలుతున్నాయని రోగులు వాపోతున్నారు. వాటిని అదుపు చేయాల్సిన సిబ్బంది సరైన మందులు వాడకపోవడంతో అవి రోజురోజుకు పెద్ద సంఖ్యలో పెరిగిపోతున్నాయి. రోగాలను నయం చేసుకోవాలని ఆసుపత్రికి వస్తే కొత్త రోగాలు అంటుకుంటాయేమోనని భయపడుతున్నారు. పరిస్థితి చేయి దాటిపోయిన అధికారులు మాత్రం ఎలాంటి చొరవ చూపడం లేదంటూ తీవ్ర ఆవేదనలో చెందుతున్నారు. రాత్రి సమయాలలో ఎటు చూసినా పురుగులు దోమలే నిండిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌లో ప్రతి 500 ఓట్లకు ఒక టేబుల్ ఏర్పాటు చేయాలి

అనంతపురం,మేజర్ న్యూస్ : జూన్ 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపులో పోస్టల్ బ్యాలెట్ కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ఏజెంట్, టిడిపి సీనియర్ నాయకుడు, లాయర్ గాజుల ఆదెన్న విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎన్నికల అధికారి అయిన ఆర్డీఓకు ఒక వినతి పత్రం అందజేశారు. పోస్టల్ బ్యాలెట్ లో ప్రతి 500 ఓట్లకు ఒక టేబుల్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు ప్రతిసారి ఎక్కువ సమయం తీసుకుంటున్నందున.. ఇలాంటి పరిస్థితి లేకుండా ఎక్కువ టేబుల్స్ ఏర్పాటు చేస్తే అన్ని పార్టీలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని ఆయన ఎన్నికల అధి కారి దృష్టికి తీసుకెళ్లారు. దీనివలన కౌంటిం గ్ త్వరగా పూర్తి అవుతుందని అన్నారు. దీనిపై అనంతపూర్ అర్బన్ 153 ఆర్వోకి, కలెక్టరేట్ నందు డిఆర్ఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది దానికి వారు సానుకూ లంగా స్పందిస్తూ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు...



# రామకృష్ణ..కాస్త చూడయ్యా...

**- ఐదేళ్లు దాటుతున్నా చెల్లించని బకాయిలు...**
**- కాళ్ళు అరిగేలా తిరుగుతున్న ఓ సీనియర్ సిటిజన్**
**- ఇది శ్రీనివాస సర్వీస్ సెంటర్ కన్నీటి వేదన**

తాడిపత్రి, మేజర్ న్యూస్ : ఆయనది ఓ చిన్న సర్వీస్ సెంటర్. ఆ ప్రాంత రెవెన్యూ అధికారుల హామీ మేరకు 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో శ్రీనివాసా సర్వీస్ స్టేషన్ తాడిపత్రి వారు ఎలక్షన్ కు సంబంధించి పెట్రోలు డీజిల్ తహసిల్దార్ ఇండెంట్ మేరకు సప్లై చేశారు. అందుకు సంబంధించిన ఇండెంట్ బిల్స్ మొత్తం సబ్మిట్ కూడా చేశారు. ఈ మొత్తం పెద్ద మొత్తమేమీ కాదు. అప్పటి రెవెన్యూ అధికారుల లిఖిత పూర్వక హామీ మేరకు రూ. 94 వేల 110 రూపాయలు మాత్రమే. ఇందుకు సంబంధించి రావాల్సిన బకాయిలు రాలేదని 2020 మే 21 నుండి చాలాసార్లు ఉన్నత రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. అనంతపురం స్పందనలో కూడా పలుమార్లు సమస్యను తేదీలవారీగా 2020 మే 21న, 2020 జూన్ 28న 2021, డిసెంబర్ 10, 2024 మార్చి 11, డిసెంబర్ 31 న సమస్యను విన్నవించుకున్నాడు. అయితే కింది స్థాయి అధికారులు మేమింతే మా విధి విధానం అంతే అన్నట్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉండడంతో ఎటు పాలు పోనీ ఆ సీనియర్ సిటిజన్ జిల్లా రెవెన్యూ అధికారికి కూడా వినతితో విన్నవించుకున్నాడని తెలిసింది. అయితే ఈ విషయంలో మేజర్ న్యూస్ జిల్లా రెవెన్యూ అధికారిని తప్పు పట్టడం లేదు. రెవెన్యూ వ్యవస్థలోనే చాలా మంచి పేరును ఆయన తన వంతు బాధ్యతగా కిందిస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారని సమాచారం. అయితే దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలేదు అన్నట్లుగా కిందిస్థాయి రెవెన్యూ అధికారుల పుణ్యమా ఆ సీనియర్ సిటిజన్ కు అగచాట్లు తప్పడం లేదని తెలిసింది. మరి ఈ విషయంపై కిందిస్థాయి రెవెన్యూ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో మేజర్ న్యూస్ మరో కథనం కోసం వేచి చూస్తుంది.

**మాకు న్యాయం చేయండి :** మేము ఏమి చేయాలో అర్థం కావడం లేదు, మేము సీనియర్ సిటిజన్స్ అని సంబంధిత కిందిస్థాయి రెవెన్యూ అధికారుల వద్ద మొరపెట్టుకున్నా కూడా ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదు. న్యాయం చేయగలరని కోరుతున్నారు

### వర్షం వచ్చినా స్ట్రాంగ్ రూములు తడవకుండా

# టార్పాలిన్ ఏర్పాటు చేయాలి

**- 24 గంటల్లోపు టార్పాలిన్ ఏర్పాటు పనులు పూర్తి కావాలి**
**- స్ట్రాంగ్ రూముల వద్ద అనునిత్యం అప్రమత్తంగా ఉండాలి**
**- జిల్లా కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి వినోద్ కుమార్.వి**
**- జేఎన్టీయూలో స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



అనంతపురం,మేజర్ న్యూస్ : వర్షం వచ్చినా స్ట్రాంగ్ రూముల్లోకి ఒక్క చుక్క నీరు వెళ్లకుండా, స్ట్రాంగ్ రూములు తడవకుండా టార్పాలిన్ ఏర్పాటు చేయాలని, వచ్చే 24 గంటల్లోపు టార్పాలిన్ ఏర్పాటు పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం నగరంలోని జేఎన్టీయూలో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్, సి%డ%డి స్ట్రాంగ్ రూములను రోజువారి తనిఖీలలో భాగంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే 4, 5 రోజుల్లో భారీగా వర్షం వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో జేఎన్టీయూలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములలోకి వర్షం నీరు లీకేజీ అయి వెళ్లకుండా అత్యంత పటిష్టమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూముల ముందు, వెనుక భాగంలో టార్పాలిన్ ఏర్పాటు చేయాలని, పైఅంతస్తు నుంచి నీరు లీకేజీ కాకుండా చూసుకోవాలని, ఒక్క చుక్క నీరు లోపలికి వెళ్ళరాదన్నారు. స్ట్రాంగ్ రూములపైన ఎటువంటి మెటీరియల్ లేకుండా తొలగించాలన్నారు. ప్రతి స్ట్రాంగ్ రూముల ఎదుట లైటింగ్ ఏర్పాటు చేయాలని, సీసీటీవీ వ్యూ బాగా కనిపించాలన్నారు. పై ఫ్లోర్ లో ఉన్న మరుగుదొడ్లను మూసివేయాలని, ప్రతి చోటా లీకేజీలను తనిఖీ చేయాలన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా చర్యలు అత్యంత పకడ్బందీగా ఉండాలన్నారు. కౌంటింగ్ వరకు అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్, సిడి స్ట్రాంగ్ రూములను, ఎలక్షన్ పేపర్ రూమ్, జనరల్ కౌంటింగ్ మెటీరియల్ రూముల వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి రాంభూపాల్ రెడ్డి, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, ఈఈ ప్రసాద్ రెడ్డి, సిఐ రెడ్డప్ప, ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వేరుశనగ విత్తనాలు 90% సబ్సిడీతో ఇవ్వాలి



అనంతపురం,మేజర్ న్యూస్ :ఖరీఫ్ సీజన్ ప్రారంభ మవుతున్నందున వేరుశనగ విత్తనాలను 90 శాతం సబ్సిడీతో రైతులకు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ డిమాండ్ చేసారు. నేడు గణేనాయక్ భవన్ లో ఓ. నల్లప్ప అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి. రాంభూపాల్ మాట్లాడుతూ గత సంవత్సరం తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల వల్ల 29 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. ఈ పరిస్థితుల్లో అత్యధిక మంది రైతులు పంటల సాగు చాలా కష్టసాధ్యం. కావున ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలను పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేసింది. ఈనెల 24 వ తేదీన అన్ని మండల తహసీల్దార్ ఆఫీస్ ల ద్వారా ప్రభుత్వానికి విజ్ఞాపనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొనాలని కోరారు. గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలకు చేరుతున్న విత్తనాల నాణ్యతపై తనిఖీలు ముమ్మరం చేయాలని కోరారు. అలాగే పత్తి విత్తనాల నాణ్యతాలోపం వల్ల గత సంవత్సరం జిల్లాలో పెద్ద ఎత్తున రైతులు నష్టపోయారు. ఈ సంవత్సరం అటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సావిత్రి, బాలరంగయ్య, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, రామిరెడ్డి, ఆర్ వి నాయుడు, తరిమెల నాగరాజు, నాగమణి, నిర్మల, అచ్యుత్, భాస్కర్, జగన్, ముష్కిన్, వెంకటనారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సిద్దయ్య గుట్టలో వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి వేడుకలు ఆలయ కమిటీ అధ్యక్షురాలు జయశ్రీ, కమిటీ సభ్యులు, భక్తదుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు రవీంద్రనాథ శర్మ, పరశురామ శర్మ వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి శ్రీ లక్ష్మీనరసింహ మూల విరాట్ విగ్రహాలకు వివిధ అభిషేకాలతో పాటు వివిధ పూలు, తులసి మాలలు తో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం భక్తాదులు నరసింహ జయంతి పాటలను, భజనలు నిర్వహించారు. తదుపరి అర్చకులు నరసింహ స్వామి జయంతి వృత్తాంతాన్ని భక్తాదులకు వివరించారు. నరసింహస్వామి విష్ణుమూర్తి అవతారాలలో చాలా ముఖ్యమైన శక్తివంతమైన అవతారము అని, శరీరం సగభాగం మనిషి ఆకారం సగభాగం సింహ రూపంలో దర్శనం ఇస్తారని వారు తెలిపారు. హిరణ్య కాచిపూడి వరాన్ని ఉద్దేశించి స్వామి ఈ రూపంలో అవతరించారని పురాణాల ప్రశస్థి అని తెలిపారు. తదుపరి ఆలయ కమిటీ అధ్యక్షురాలు జై శ్రీ మాట్లాడుతూ 400 సంవత్సరాల కిందట ఉన్నటువంటి ఈ ఆలయాన్ని పునః ప్రతిష్ట కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, మొత్తం ఆలయాన్ని రాతితోనే నిర్మించడం జరుగుతుందని తెలిపారు. అతి త్వరలో ఈ ఆలయ నిర్మాణం పూర్తి అవుతుందని, ఈ ఆలయానికి భక్తాదులు, దాతలు తమకు తోచిన విరాళాలని అందించి, ఆలయ నిర్మాణముకు సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

# పది రోజులైనా పరిటాల ఇంటి వద్ద తగ్గని నేతల సందడి

**-ప్రతిరోజు వందలాది మంది నాయకులు కార్యకర్తలు ఇంటి వద్దకు రాక**
**-మనం గెలవబోతున్నామంటూ ధీమా వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు కార్యకర్తలు**
**-ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత**
**-పోలింగ్ సరళిపై నాయకులతో చర్చలు**



**రామగిరి మేజర్ న్యూస్** ఎన్నికల పోలింగ్ ముగిసి పది రోజులైనా మాజీ మంత్రి పరిటాల సునీత క్యాంపు కార్యాలయం వద్ద ఏమాత్రం సందడి తగ్గడం లేదు ప్రతిరోజు వందలాదిమంది కార్యకర్తలు నాయకులు పరిటాల ఇంటి వద్దకు వచ్చి మనం గెలవబోతున్నామంటూ సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ నేతలందరినీ ఆప్యాయంగా పలుకరిస్తున్నారు. బుధవారం రోజు కూడా వివిధ మండలాల గ్రామాలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున తరలిరావడంతో వెంకటాపురంలో సందడి వాతావరణం నెలకొంది నేతలందరితో గ్రామాల వారీగా పరిటాల సునీత సమావేశం నిర్వహించారు. మీ ప్రాంతాల్లో ఎన్నికలు ఎలా జరిగాయి. పోలింగ్ సమయంలో ఏమైనా ఇబ్బందులు ఎదుర య్యాయా..? వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలోనూ ఖచ్చితంగా మెజార్టీ వస్తుందని వారు పరిటాల సునీతతో అన్నారు. ఎన్నికలు ముగిసాయి కాబట్టి ప్రశాంతంగా ఉండాలని.. గ్రామాల్లో ఎలాంటి కక్షలు కార్పన్యాలకు పోవద్దని ఆమె సూచించారు. వైసిపి నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుంటారని ఇలాంటి వాటి గురించి ఎవరూ పట్టించుకోవద్దన్నారు. మీ గ్రామాల్లో మీ సొంత పనులు చేసుకుంటూ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఆమె అన్నారు. కచ్చితంగా మీ గ్రామాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.

### పెన్నహొబిలం బ్రహ్మోత్సవాలు..

# ప్రశాంత వాతావరణంలో జరగాలి

**-అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో పెన్నహొబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఎలాంటి అల్లర్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఎన్నికల అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న ఆదేశించారు. బుధవారం పెన్నహొబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సన్నిధికి చేరిన అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న కు ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నరసింహ స్వామి చెంత ఆమె పేరు మీద ప్రధాన అర్చకులు ద్వారకానాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న బ్రహ్మోత్సవాల నిర్వహణ, భక్తుల కోసం అందించే ఏర్పాట్ల వివరాలను ఆలయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఉత్సవాల వివరాలు, రథోత్సవం రోజున ఏ ఏ ప్రాంతాల నుంచి ఎంతమంది భక్తులు హాజరవుతారన్న సమాచారాన్ని అధికారుల నుంచి సేకరించారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. బ్రహ్మోత్సవాలను పెద్ద ఎత్తున జరుపుకోవాలని ఆలోచన భక్తులకు ఉంటుందని, అయితే ఎన్నికల పరిమితులను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని, వారి సలహాలు సూచనల మేరకు బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా జరుపుకునేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న ఆలయ అధికారులకు సూచించారు.

### ఈవీఎం స్ట్రాంగ్

# రూమ్‌లను పరిశీలించిన అమిలినేని



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలోని జేఎన్‌టీయు వద్ద ఈవీఎంలను ఉంచిన స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించి, వాటి భద్రత గురించి అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్న కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీరామిరెడ్డి తాగునీటి ప్రాజెక్టుకు సంబంధించి సమస్యల్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి 40 లక్షల ఇప్పటికే రిలీజ్ చేశారని, మిగిలిన సమస్యను కూడా అతి తొందరలో పరిష్కరిస్తానని మాట ఇచ్చారు. ఎన్నికల సందర్భంగా జరిగినటువంటి దాడులు గురించి ప్రత్యేకంగా కలెక్టర్‌తో మాట్లాడడం జరిగింది. ఆ కేసులకు సంబంధించినటువంటి వ్యక్తులను అడిగి తెలుసుకున్నారు. కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామంలో ఎన్నికల సందర్భంగా కారుపై దాడికి పాల్పడిన విషయాన్ని ప్రత్యేకంగా చర్చించడం జరిగింది. బీటీపీ ప్రాజెక్టుకు ఎగువన కర్ణాటక ప్రాంతం నుంచి వస్తున్నటువంటి ఇన్ఫో వాటర్ గురించి కలెక్టర్‌తో అమిలినేని సురేంద్రబాబు మాట్లాడారు. ఆ నీటిని వృధా కాకుండా ప్రణాళిక బద్ధంగా చెరువులకి ఎలా తీసుకెళ్లాలి ఆ నీటి ద్వారా ప్రజల నీటి కష్టాలను పోగొట్టడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత వాసులకు మెరుగైన రహదారులు, వైద్య సదుపాయాల ఏర్పాట్లు గురించి కూడా మాట్లాడారు. ఎపిఐఐసి భూమిలో చిన్న పరిశ్రమల గురించి చర్చించడం జరిగింది. వీటన్నింటిపై కలెక్టర్ స్పందించి తప్పకుండా కళ్యాణదుర్గం ప్రాంథంలోని సమస్యల పరిష్కారం, మిగిలిన అంశాలపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

# 26న ఉచిత చిన్న పిల్లల వైద్య శిబిరం

**- స్పందన హాస్పిటల్ నిర్వాహకులు డా బషీర్, డా సోనియా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్‌లో గల స్పందన హాస్పిటల్ లో ఈ నెల 26వ తేదీ ఆదివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు చిన్న పిల్లల ఉచిత వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు స్పందన హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు వచ్చే జ్వరము, విష జ్వరాలు, దగ్గు, ఊపిరితిత్తుల సమస్యలు, కడుపునొప్పి, మలేరియా, టైఫాయిడ్, న్యూమోనియా, పురిటి పిల్లల పచ్చ కామెర్లు, బేదులు, మెదడు వాపు వ్యాధి తదితర జబ్బులకు ప్రభుత్వ పథకాల ద్వారా ఉచితంగా అడ్మిషన్ చేసుకొని వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా మా హాస్పిటల్ లో ప్రతి సోమవారం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచితంగా ఓపి కూడా చూడబడునని తెలిపారు. పురిటి పిల్లల కోసం ఐసీయూ, ఫోటో తెరపి, హైఫ్లో ఆక్సిజన్ మిషన్స్, వెంటిలేటర్లు అన్నివేళలా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రముఖ ఎండి, (కర్నూల్ మెడికల్ కాలేజ్ )చిన్నపిల్లల వైద్య నిపుణులు- డాక్టర్ కే. మహేంద్ర చే మంచి వైద్య చికిత్సలతో పాటు చిన్నపిల్లల పట్ల ఆరోగ్యం విషయంపై తీసుకోవలసిన వాటిని గూర్చి తెలియజేయడం జరుగుతుందన్నారు. అవసరమైన వారు వైద్య సేవలను ఉపయోగించుకోవాలని, పేద కుటుంబాలకు ఇదొక మంచి అవకాశం అని వారు తెలిపారు.

## ప్రాసెసింగ్ యూనిట్‌ను

# తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలో ఉన్న శ్రీ వినాయక సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ ను జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ బుధవారం తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రైతుల నుండి స్వీకరించిన విత్తనాల వివరములు, శుభ్రపరచిన విత్తనం వివరములు, వివిధ రైతు భరోసా కేంద్రాలకు పంపించిన వివరములు పరిశీలించారు. ప్రాసెసింగ్ కేంద్రం నందు ఉన్న విత్తనాల నాణ్యతను పరిశీలించారు. రైతులకు సరఫరా చేసే విత్తనం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా నాణ్యమైన విత్తనాన్ని అందించాలని సూచించారు. నాణ్యత లోపం ఉన్న యెడల శాఖ పరమైన చర్యలు తీసుకోబడుతుంది హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏ డి ఏ ఎల్లప్ప, వ్యవసాయ అధికారులు పృథ్వీ సాగర్, వాసుకి రాణి, రాకేష్ నాయక్ పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలకు
# విత్తన వేరుశనగ బస్తాలు
### – మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్



అగళి మేజర్ న్యూస్: మండలం లోని అన్ని రైతు భరోసా కేంద్రాలకు విత్తన వేరుశనగ బస్తాలు గురువారం అందుబాటులోకి వస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బుధవారం వరకు 300 మంది రైతులు 230 క్వింటాళ్ల విత్తన వేరుశనగ కాయల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా 11 ఆర్ బి కె లకు కలిపి మొదటి విడత కింద 500 క్వింటాళ్ళు విత్తన వేరుశనగ మండలానికి సరఫరా అవుతు న్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని రైతు భరోసా కేంద్రాల్లో సోమవారం నుంచి నే రైతులు విత్తన వేరుశనగ కోసం రిజిస్ట్రేషన్ చేసుకొంటున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకొన్న రైతులకు వెంటనే విత్తన వేరుశనగ కాయల ను పంపిణి చేస్తామని అధికారులు తెలియజేస్తున్నారు. విత్తన వేరుశనగ కావాల్సిన రైతులు తమ తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రంలో త్వరితగతిన రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు, మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలియజేశారు.

## డాక్టరేట్ అందుకున్న కదిరి పట్టణవాసి జయరాం



కదిరి, మేజర్ న్యూస్ : రాజస్థాన్ లోని సన్రైజ్ యూనివర్సిటీ నుండి బాటని సబ్జెక్ట్ మొక్క పెరుగుదలలో విత్తనం యొక్క ప్రభావం .. వీటిలో బ్యాక్టీరియా యొక్క ప్రభావం అధ్యాయనం చేయడంపై కదిరి పట్టణానికి చెందిన జయరాం డాక్టరేట్ పట్టా అందు కోవడం జరిగింది. ఈనెల 20న తనకు యూనివర్సిటీ వారు డాక్టరేట్ పట్టాను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. కదిరి పట్టణానికి చెందిన జయరాం డాక్టరేట్ పొందడంపై ఆయన సన్నిహితులు, కుటుంబ సభ్యులు పట్టణవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## విత్తన వేరుశనగ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన ఏవో

తనకల్లు, మేజర్ న్యూస్ :మండలంలోని 14 రైతు భరోసా కేంద్రాలలో విత్తన వేరుశనగ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొన సాగుతున్నది. అందులో భాగంగా బుధ వారం మండల పరిధి లోని బాలసముద్రం రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి శ్రీహరి నాయ క్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను పరిశీలించి, ఈ ఆర్ బి కే పరిధిలో గల వే రుశనగ పంట వేసు కొని ఆసక్తిగల రైతు లందరికీ వేరుశనగ అందేటట్లు చూడాలని ఆర్బికే సిబ్బంది సాయి ప్రీతికి సూచించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే అన్ని రైతు భరోసా కేంద్రాల్లో సుమారుగా 585 మంది రైతులు వేరుశనగ కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. విత్తన వేరుశనగ కాయలు రిజిస్ట్రేషన్ కొరకు రైతులు వారి యొక్క ఆధార్ కార్డు, సెల్ ఫోను, పట్టాదారు పాసుబుక్ తీసుకొని వారి యొక్క రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవా లని మండల వ్యవ సాయ అధికారి శ్రీహరి నాయక్ కోరారు.



# 28 మంది బైండోవర్ : ఎస్ఐ



అగళి మేజర్ న్యూస్: అగలి మండలంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులను ఇప్పటి వరకు 28 మందిని బైండోవర్ చేసినట్లు ఎస్.ఐ. వీరేష్ తెలిపారు.ఎన్నికల కౌంటింగ్ నిమిత్తము ముందస్తు హెచ్చరికగా బైండోవర్ చేసినట్లు తెలిపారు.అదేవిధంగా జూన్ 6 వ తేదీ వరకు 144 సెక్షన్ కూడా అమలులో ఉంటుందన్నారు. గొడవలకు, ఘర్షణలకు దూరంగా ఉండాలని శాంతియుతంగా మెలగాలని ఎలాంటి ఘర్షణలకు పాల్పడిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అగలి మండలం కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్నందున కర్ణాటక మద్యం, మట్కా,జూదం గుట్కా తదితర వాటిపై ఉక్కు పాదం మోపామన్నారు చెక్ పోస్టుల వద్ద కూడా పూర్తి గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి ఘర్షణలకు గొడవలకు చోటు చేసుకోకుండా అలాంటివారు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు గ్రామాల్లో కూడా ఎప్పటికప్పుడు పర్యటిస్తున్నామన్నారు. 28 మందిని తాసిల్దార్ వెంకటేశ్వర్లు ముందు హాజరు పరిచామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అన్నారు.

## రాజకీయ పార్టీల నాయకులతో సిఐ సమావేశం
### – విజయోత్సవ సంబరాలు జరపరాదు..



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం సీఐ రాజేంద్ర యాదవ్, ఎస్సై రమేష్ బాబులు సమావేశం నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ జూన్ 4 జరగ బోవు ఎన్నికల కౌంటింగ్కి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కొన్ని సూచనలు చేయ డమైనది. ఎక్కడ కూడా బాణాసంచా కాల్చ రాదు. విజయోత్సవ సంబరాలు జరుప రాదు. ఇతర పార్టీలను కించపరిచే ఎటువం టి వాఖ్యలు చేయరాదు. అందరూ కూడా సంయమనం పాటించాలని సూచించారు. ఏ పెట్రోల్ బంకు యజమానులు కూడా పెట్రోల్, డీజిల్ బాటిల్లకి ,డబ్బాలకి పట్ట రాదు, కేవలము వాహ నాలకు మాత్రమే పట్టాలన్నారు. పల్లెలలో డీజిల్,పెట్రోల్ అమ్మరాదు, అలా అమ్మినా వారి దగ్గర ఉన్న డీజిల్,పెట్రోల్ ని సీజ్ చేసి కేసులు కట్ట డం జరుగుతుందని హెచ్చరించారు. ఎవరు కూడా బాణసంచా అమ్మడం ,నిలువ చేసుకో వడం, సరఫరా చేయడం నేరం వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సురేంద్ర బాబు పోలీస్ సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట గెలుపు కోసం గిరిప్రదక్షిణ

తనకల్లు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ గెలుపొందాలని మండలంలోని తెలుగు దేశం నాయకులు బుధవారం తమిళ నాడు రాష్ట్రం తిరువ న్నమలై లో అరుణా చల గిరి ప్రదక్షణ గావించి ప్రత్యేక పూజ లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ అత్య ధిక మెజార్టీతో గెలిచే విధంగా ఆ మహా శివుని ఆశీస్సులు ఆయనపై ఉండాలని 14 కిలోమీటర్ల గిరి ప్రదర్శన, శివునికి ప్రత్యేక పూజలు చేశా మన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సోంపాలెం నాగభూ షణ, రజక సంఘం అధ్యక్షుడు మీరాశి వేమనారాయణ, జరిపిటి రవి, గౌనూరి గోపీనాథ్, పూజారి కిష్టన్న, పులి కంటి నరసింహులు తది తరులు పాల్గొన్నారు.



## రమేష్‌రెడ్డిని పరామర్శించిన టిడిపి నాయకులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండలం లోని చెరువాండ్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల రమేష్ రెడ్డి ప్రమాద వశాత్తు గాయపడడం జరిగింది. ఈ విషయం తెలుసుకు న్న టిడిపి నాయకులు రమేష్ రెడ్డిని బుధవారం పరామ ర్శించారు. మీకు అన్ని విధాలుగా తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని విధాలుగా అండగా ఉంటారని, అధైర్య పడవద్దు అని వారు భరోసా ఇచ్చారు. అలాగే రమేష్ రెడ్డి కి డాక్టర్ బుట్టి నాగ భూషణ్ నాయుడు ప్రథమ చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, మైలే రామచంద్ర. డి శ్రీనివా సులు, బి విష్ణువర్ధన్ రెడ్డి, మల్లి కార్జున్ రెడ్డి, పఠాన్ బాబావలి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం రవికుమార్, కె.బి. మంజునాథ్ రెడ్డి, డి అరవింద్ బాబు, కే తిరుపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**




అనంతపురం, మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు, మే - 2024పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు 24.05.2024వ తేదీ నుంచి 01.06.2024వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం 02:30 గంటల నుంచి 05:30 గంటల వరకు రెండవ సంవత్సరం పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లాలో 170 జూనియర్ కళాశాలలు ఉండగా, 18 జోన్లలో, 22 స్టోరేజ్ పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. 34 కళాశాలల్లో థియరీ ఎగ్జామినేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటి సంవత్సరం సంబంధించి 15,921 మంది జనరల్ విద్యార్థులు, 980 మంది ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 16,901 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. రెండవ సంవత్సరం సంబంధించి 5,017 మంది జనరల్ విద్యార్థులు, 592 మంది ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 5,609 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. మొదటి, రెండవ సంవత్సరం కలిపి మొత్తం 22,510 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు బందోబస్తు నిర్వహించాలని, గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు వచ్చేందుకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ మిషన్లను మూసి వేయించాలన్నారు. అన్నిచోట్ల ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేయాలని, ఒత్తిడిలో ఉన్న విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని, సైకలాజికల్ కౌన్సిలింగ్ అందించాలన్నారు. పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో విద్యార్థులకు మంచి విద్యా శిక్షణ అందించడం ఎంతో ముఖ్యమని, ఇందుకోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్ రెడ్డి, డివిఈవో వెంకటరమణ నాయక్, డీఈవో వరలక్ష్మి, ఇన్చార్జి డిఎంహెచ్ఓ డా.సుజాత, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, లేబర్ డీసీ లక్ష్మీ నరసయ్య, ఏపీఎస్ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ మేనేజర్ రమేష్ బాబు, ఏపీఎస్పీడీసీఎల్ ఏడి వివేకానంద స్వామి, జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్లు మహమ్మద్ రఫీ, జగన్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, రాయదుర్గం ఇన్‌చార్జ్,
రాయదుర్గం టౌన్, రాయదుర్గం రూరల్,
పుట్టపర్తి రూరల్, కొత్త చెరువు

# పాల బావిని శుభ్రపరచిన యువత..



కదిరి, మేజర్ న్యూస్: కదిరి పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో హిందూపురం రోడ్డులో ఉన్న పాలబావిలో వ్యర్థాలు,చెత్తాచెదారం పడి ఉన్నాయి. ముత్యాల చెరువు కు చెందిన యువకులు నరేష్ నాగేంద్ర నరసిం హులు వెంకటేష్ కదిరి పట్టణానికి చెందిన కార్తీక్ గణేష్ నవీన్ హరిప్రసాద్ తదిత రులు బావిని శుభ్రపరచడం జరిగింది. కదిరి పట్టణానికి చెందిన గజ్జర్ పెయింట్ షాప్ యజమాని కిన్నెర సిద్దు బావి చుట్టూ పెయింట్ వేసేందుకు రంగులు సమకూ ర్చారు. యువకులు మాట్లాడుతూ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి భక్తురాలు సాసువుల చిన్నమ్మ తన భక్తికి నిదర్శనంగా పాలబా వని తవ్వించారని తెలిపారు. నేడు పాల బావి ఇలాంటి ఆదరణకు నోచుకోలే దని, పైగా వ్యర్థాలతో ఉండడాన్ని చూసి స్వామివారి భక్తులు వాపోతున్న విధానాన్ని చూసి తాము పరిశుభ్రపరచడం జరిగిందన్నారు. పాల బావి ఎప్పటికీ ఎండిపోదని అలాంటి బావిని శుభ్రపరచడం జరిగిందన్నారు. స్వామి వారి భక్తులు లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే సమయంలో ఈ పాల బావి లోని నీటిని తలపై చల్లుకొని వస్తారని, బావిలో నీరు కలుషితమై ఉండడాన్ని చూసి భక్తులు అక్కడ వాహనాలను ఆపేందుకు సైతం ఇష్టపడడం లేదని తెలిపారు. ఎవరో కూడా పట్టించు కోక పోకపోవడంతో తాము శుభ్రం చేయడం జరిగిందన్నారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అధికారులు పాల బావి పవిత్రతను కాపాడేలా ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని యువకులు డిమాండ్ చేశారు.

# శాంతిభద్రతలను పరిరక్షించాలి..

**- మడకశిర రూరల్ సీఐ రాజకుమార్**

అగళి మేజర్ న్యూస్.. మండలంలోని అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేలా ప్రత్యేక నిఘా పెట్టి శాంతి భద్రతలకు పరిరక్షించాలని మడకశిర రూరల్ సీఐ రాజకుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు తనిఖీ చేశారు. పాత పెండింగ్ కేసులు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. అంగళ్ళు, పెట్రోల్ బంకుల యజమా నులు పెట్రోల్, డీజిల్ ను లూజుగా విక్రయిస్తే చర్యలు తప్పవ న్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి ఘర్షణలు, అల్లర్లు తలెత్తకుండా వివిధ పార్టీల రాజకీయ నాయకులను 28 మందిని బుధవారం తహ సిల్దార్ వెంకటేశ్వర్లు ఎదుట హాజరు పరిచి బైండోవర్ చేసినట్లు సిఐ రాజ్ కుమార్ తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో మెలగాలన్నారు.



# రాయితీ విత్తన వేరుశనగను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- విత్తన వేరుశనగను పరిశీలించిన జెడి సుబ్బారావు**



కదిరి, మేజర్ న్యూస్: ఖరీఫ్ సీజన్ సందర్భంగా రైతులకు ప్రభుత్వం రాయితీతో అందజేస్తున్న విత్తన వేరుశనగను సద్వి నియోగం చేసుకో వాలని రైతులను జిల్లా వ్యవసాయ అధికారి అధికారి సుబ్బారావు కోరారు. బుధవారం శివ సాయి ఆగ్రో సీడ్స్, కాకతీయ ఆగ్రో సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్ ను ఆయన కదిరి వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి తో కలిసి పరిశీలించారు. సందర్భంగానే వేరు శనగ విత్తన నాణ్య తను ఆయన పరిశీలిం చారు. రైతులకు నాణ్యమైన విత్తన కాయలు అందజేయ డానికి చర్యలు చేపట్టాలని వ్యవసా య అధికారికి సూచిం చారు. ఈనెల 29న విత్తన వేరుశనక్కా యలు పంపిణీ చేయడం జరుగు తుందని అందుకోసం రైతు భరోసా కేంద్రా లలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోం దని జెడి వివరించారు. రైతులు ఆర్బికే కేంద్రాల వద్దకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ కచ్చి తంగా తీసుకెళ్లాలని సూచించారు. 0.5 ఎకరాలు ఉన్న రైతుకు ఒక బస్తా , ఎకరా ఉన్న రైతుకి రెండు బస్తాలు, ఎకరా కి పైగా భూమి కలిగిన రైతులకు మూడు బస్తాలు చొప్పున విత్తన కాయలు పంపిణీ చేయడం జరుగుతుం దని పేర్కొన్నారు. కే -6 రకం, టి సి జి ఎస్ 16 94 తనానికి సంబంధించి 30 కిలోల బ్యాగు సబ్సిడీ పోను 1710 రూపాయలు చెల్లించాలని తెలిపారు. అలాగే కదిరి లేపాక్షి (18 12) రకం విత్తనానికి సంబంధించి 30 కిలోల బ్యాగు సబ్సిడీ పోను 15 56 రూపాయలు అని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పంటల సాగు చేసుకోవాలని కోరారు.



## 24, 25న జావా యెజ్డి మెగా సర్వీస్ క్యాంప్...

### - పాల్గొననున్న ఒరిజినల్ పరికరాల తయారీదారులు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జావా యెజ్డి తమ మెగా సర్వీస్ క్యాంప్ ను అనంతపురం కు తీసుకొస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈనెల 24, 25వ తేదీల్లో అనంతపురం రుద్రంపేట బైపాస్ రోడ్డు శ్రీనివాస మోటార్స్ డోర్ నెంబర్ 1-697 లో మెగా సర్వీస్ క్యాంప్ నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరంలో భాగంగా, 2019-2020 జావా మోటర్సైకిళ్ల యజమానులు సమగ్ర వాహన ఆరోగ్య తనిఖీకి, ఎంపిక చేసిన విడిభాగాలను ఉచితంగా పొందడానికి అర్హులు. మోతుల్, అమరాన్ మరియు సియట్ టైర్లతో సహా ప్రముఖ ఒరిజినల్ ఎక్విప్మెంట్ సప్లయర్లు కస్టమర్లకు సహాయం చేయడానికి చురుకుగా పాల్గొంటాయి. దీర్ఘకాలిక కస్టమర్ సంతృప్తి కోసం నిరంతర నిబద్ధతతో, జావా యెజ్డ్ మోటర్సైకిల్స్, కాంప్లిమెంటరీ ఎక్సటెండెడ్ వారంటీలను అందిస్తోంది. అదనంగా, మార్పిడి విలువను అంచనా వేయడానికి వారి మోటర్ సైకిళ్లను అప్ గ్రేడ్ చేయడానికి ఆసక్తి ఉన్న యజమానుల కోసం ఒక నిర్దేశిత జోన్ ఏర్పాటు చేయబడుతుంది. జావా యెజ్డ్ మోటర్సైకిళ్ల యజమానులు తమ వాహనాల సర్వీసింగ్ కోసం సమీప బ్రాండ్ డీలర్షిప్లో తమ స్లాట్ ను బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

## మాక్ డ్రిల్ ప్రదర్శించిన పోలీసులు

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణ పరిధిలోని ఆటోనగర్ సమీపంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బుధవారం డిఐజి షిమోన్సీ వాజ్ పేయి,ఎస్పీ గౌతమి శాలి ఆధ్వర్యం లో మాక్ డ్రిల్ ప్రదర్శన చేశారు. ఈ మాక్ డ్రిల్ లో ఆర్మీ ఫోర్స్, సెంట్రల్ ఫోర్స్, లోకల్ పోలీసులు కలిసి పట్టణంలో సార్వత్రిక ఎలక్షన్ సమయం లో వైసిపి, టిడిపి ఇరువర్గాలు తొమ్మిదో వార్డ్ ఓంశాంతి నగర్ పోలింగ్ బూత్ వద్ద రాళ్ల దాడి జరిగిన సంఘటన విధేయతమే.అలాగే మరసటి రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల





మైదానంలో టిడిపి, వైసిపి ఇరువర్గాలు ఒకరిపై ఒకరు రాళ్ల దాడి చేసుకోవడం పై ఈ సంఘటనలను పోలీస్ మాక్ డ్రిల్ చేసి, మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పోలీసులు అశోక్ పిల్లర్ వద్ద నుండి బస్టాండ్ వరకు ప్రజలకు ఎలాంటి భయం లేదు అంటూ భరోసానిస్తూ పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి జనార్ధన్ నాయుడు రూరల్ సీఐ లక్ష్మీకాంతరెడ్డి ఎస్సైలు గౌస్ బాషా, సాగర్ పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న నారాయణ స్కూల్ను సీజ్ చేయాలి..

### - పుస్తకాల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న నారాయణ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి..

### - ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నారాయణ పాఠశాల వద్ద నిరసన..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న నారాయణ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని మంగళవారం అనం తపురం కళ్యాణ్ దుర్గం బైపాస్ రోడ్డు నారా యణ బ్రాంచ్ వద్ద ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సం దర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు రమణయ్య కుల్లాయి స్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే నారాయణ విద్యాసంస్థలు ముందస్తుగా అడ్మిషన్లు చేపట్టడం జరుగుతా ఉందన్నారు. ఇప్పటికే నగరంలో చాలా చోట్ల నారాయణ విద్యాసంస్థలు అడ్మిషన్లు హౌస్ ఫుల్ బోర్డులు ఏర్పాటు చేశారన్నారు. ఒక్క తరగతికి 8 వేల నుంచి 12 వేల రూపాయల వరకు పాఠ్య పుస్తకాలను నారాయణ విద్యాసంస్థల యాజ మాన్యులు కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్న ఆ నిబంధన తుంగలో తొక్కుతూ నారాయణ పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు విద్యాసంస్థ లలో కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు ఎన్నికల హడావిడిలో ఉండి పలానా పలానా విద్యాసంస్థలలో ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారు. పుస్తకాల అమ్ముతున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేసి వారం రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఒక్క విద్యాసంస్థలను కూడా సందర్శించలేదని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రత్యక్షంగా పరోక్షంగా మద్దతు పలుకుతున్న విద్యాశాఖ అధికారుల



పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆధారాలతో అడ్మిషన్లు చేస్తున్నారని తెలియజేసిన కనీసం కింద స్థాయి అధికారులను కూడా పర్యవేక్షణకు పంపించకుండా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అనంతపురం కు సంబంధించిన ఎంఈఓ వెంకటస్వామి కి అడ్మిషన్లు చేస్తున్నారు. పుస్తకాల అమ్ముతున్నారని తెలియజేసీ నా కనీసం ఫోన్లు కూడా ఎత్తనటువంటి పరిస్థితి ఎంఈఓ ది అన్నారు. తక్షణమే ఎంఈఓ వెంకటస్వామి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు కలెక్టర్ స్పందించి ముందస్తు అడ్మిషన్లు చేస్తూ పాఠ్యపుస్తకాలముతున్న విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్ ఉమా మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ నాయకులు సమీర్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు నగర అధ్యక్షులు భీమేష్ తదితరులు పాల్గొన్నారు.